

అంతేనా?

'హావిస్'

నలుగురితోనూ నలుగుతూన్న వ్యక్తి తను గురించిన రహస్యాలు వారితో పంచుకోకపోతే ఆ నలుగురికీ కోపం రావడం సహజం. అతనికి తాము చేసిన సహాయాల్ని గుర్తుకు తెచ్చి తద్వారా తమ హక్కుల్ని ప్రకటించేవారు కొందరు. "నన్ను ముట్టుకోకు నా మాల కాకి" అని ఉండదల్చుకుంటే ఏ అడవులకో పోయి ఉండక పోయాడా అనే వారు కొందరు. ఏ మయినా సాటివాడి రహస్యాల్ని అలాగే ఉంచగల జనం ఈ సమాజంలో చాలా అరుదు.

అందులోనూ ఆ వ్యక్తి సారధిలాంటివా డయితే మరీని.

విజయసారధి ఆ కాలేజీకి రెండేళ్ల క్రితం వచ్చాడు. డిగ్రీ కోర్సులో చేరాడు. మొదట కొంత కాలం అతని ఉనికిని గురించి ఎవరూ పట్టించుకో లేదు. నలుగురితోపాటు అతనూ ఉండేవాడు. చదువులో గాని, ఆట పాటలలోగాని అతనికి ప్రముఖపాత్ర ఏమీ లేదు.

కాని రెండవ సంవత్సరం వచ్చేసరికి అతనిలో ఆశ్చర్యకరమైన మార్పు వచ్చింది. కాలేజీ విద్యార్థి సంఘానికి అతను సెక్రటరీ అయ్యాడు. ఆ ఏడే వచ్చిన కళాశాల రజతోత్సవాన్ని నలుగురూ సెభాష్ అనేలా నిర్వహించాడు. కార్యశూరతకు, దీక్షకు విజయసారధి పనిపించుకున్నాడు.

మనిషైపుట్టాక ప్రతివారికీ కొన్ని నియమాలు కట్టుబాట్లు ఉంటాయి. ఉండాలి. వాటిని తప్పి అధోగతికి పోతూ ఉంటే—ఆ వ్యక్తి కన్న తండ్రే కావచ్చు—వారించడం, దారికి రాకపోతే ఎదిరించడం తోడివారికి, అందులోనూ కుమారునికి విధ్యుక్త ధర్మమే కాదా?

అలాంటి జ్ఞానం ఉన్న వ్యక్తి అత్యంత గౌరవనీయుడు.

అయితే ఏం? బరితెగించి బట్టలు కుట్టుకుని బతుకుతున్నవాడు. అతని కులమేమిటో గోత్రమేమిటో తెలియదు. అలాంటి వాడితో కూతురు స్వేచ్ఛగా తిరుగుతూ ఉండంటే శాస్త్రి ఎలా సహించగలడు?

కాదంటే మాలతి సహించగలదా? ఒకసారి దెబ్బ తిని ఉన్న సారధి తట్టుకోగలడా?

ఇంతకూ ఈ సారధి ఎవరు?

ఆ సమయంలోనే మాలతితో స్నేహం సంపాదించుకున్నాడు. ఆమెకు ఆప్తుడయ్యాడు.

అయితే తమాషా ఏమిటంటే అతన్ని గురించి అంతకు మించి మరొక్క మాట కూడా తెలియకపోవటం. అతని నివాసం కూడా ఎక్కడో ఎవరికీ తెలియదంటే అతను ఎంత గుట్టుగా ఉండేవాడో గ్రహించుకోవచ్చు.

అతని జీవిత విశేషాలు సేకరించవలసిన అవసరం పాటి విద్యార్థులలో చాలా మందికి లేకపోవొచ్చు. కాని రాఘవరావుకు ఆ అవసరం కనబడింది. అతను (సారధి) మాలతికి సన్నిహితుడవటమూ, ఆ అమ్మాయి తనకు వరసయిన దూరపు చుట్టం అవడమూ (అన్నింటికీ మించి మాలతి బంగారపు బొమ్మ అవటమూ) అందుకు హేతుభూతాలయినాయి. ఈ సారధి పూర్తి జీవితాన్ని తెలుసుకుంటే, అందులోని గర్హనీయమైన (?) అంశాలను మాలతి తండ్రి చెవిన వేస్తే వారి స్నేహం అంతరిస్తుంది. ఆలోచనకన్నా ఆవేశం ఎక్కువయిన మాలతి తండ్రి ఆమెను చదువు మానిపించి తనకిచ్చి ....

అయితే రాఘవరావు చాలామందిలా పోచుకోలు 'విలన్' కాదు. అందుచేత అతను తన ఉద్యమం పబ్లిక్ పరీక్షలు అయిపోయిందాకా అమలు చెయ్యలేదు. ఆ మరునాడు హుటాహుటి కాలేజి ఆఫీసుకు వెళ్ళాడు. అక్కడ తనకున్న పలుకుబడి ఉపయోగించి సారధి వివరాలు కొన్ని సేకరించాడు.

సారధి తండ్రి రాజశేఖరరావు. అతను (సారధి) ఇంటర్ మీడియెట్ విశాఖపట్నంలో చదివాడు. ప్రస్తుతం (అంటే కాలేజీలో చేరిననాటికి) వయస్సు ఇరవై సంవత్సరాలు. ఇంటర్‌లో బ్రహ్మాండమయిన మార్కులు వచ్చాయి. తండ్రి బతికే ఉన్నాడు; భూస్వామి.

రాఘవరావు నుదుట పట్టిన చెమట తుడుచుకున్నాడు. అతనిలో కొత్త సందేహాలు కలిగినాయి.

విశాఖపట్నంలో ఇంటర్ చదివినవాడు ఇంత దూరం వచ్చి బీకాం చదవడం ఎందుకు? అక్కడ లేదా? పైగా భూస్వామికొడుకయినవాడు, అంతబాగా మార్కులు తెచ్చుకున్నవాడు, ఆనర్సులో జేరలేకపోయినాడా? అదీగాక పద్దెనిమిదేళ్ళకే ఇంటర్ పాసయినవాడు ఇరవయ్యో ఏటయిక్కడ జేరడమేమిటి? ఈమధ్య రెండేళ్ళు ఏం చేశాడు?

కాబట్టి ఇందులో ఏదో ఉంది.

అదేమిటో మాలతికి తెలుసు ననేందుకు దాఖలాలేమీ లేవు. కనుక అతని విషయాలు తెలిసినవారు తన అధ్యాపకులు అయివుండవచ్చు. వారిలో భానుప్రకాశరావుగారు తనకు 'గురువు' గారు. రహస్యాల్ని రహస్యంగా తనతో చెప్పగలవాడు ఆయనొక్కడే.

రాఘవరావు మరింక ఆలోచించలేదు. వెంటనే భానుప్రకాశరావుగారి దగ్గరకు పోయి తన సందేహాలు వెలిబుచ్చాడు.

ఆయన పూర్తి వివరాలు చెప్పాడు.

అవి వింటూంటే రాఘవరావులో కలిగిన భావాల్ని స్పష్టంగా వివరించటం కష్టం. అతనికి ఆనందం కలిగింది. ఆశ్చర్యం కలిగింది. కొంత విచారమూ, మరికొంతకోపమూ కలిగినాయి.

ఈ వివరాలన్నీ మాలతి తండ్రికి తెలిస్తే, ఆమెకూ, సారధికీ ఇకమీద స్నేహం ఉండదు. గనుక తాను ఇప్పుడే వెళ్ళి ఆ విషయాలన్నీ ఆయనతో చెప్పాలి.

రాఘవరావు గడియారం చూసుకున్నాడు. సాయంత్రం అయిదు కావస్తోంది. శాస్త్రిగారు ఇంకో గంట వరకూ ఇంట్లోనే వుంటాడు.

రాఘవరావు వాళ్ళింటికి జేరుకున్నాడు. అతను అనుకున్నట్లుగానే శాస్త్రిగారు ఇంట్లోనే ఉన్నాడు. అతన్ని చూడంగానే "ఏరోయ్ ప్రెసిడెంటూ దారి తప్పి వచ్చావ్?" అన్నాడు.

"వెదుక్కుంటూనే వచ్చాను మామయ్యా. మాలతి ఇంట్లో లేదా?" అన్నాడు రాఘవరావు.

"బయటికి వెళ్ళినట్లుంది. ఏం మళ్ళీ ఏదన్నా ఉత్సవమా?" అన్నాడు శాస్త్రిగారు.

"వూరికేనే అడిగాను" అన్నాడు రాఘవరావు.

"పరీక్షలు బాగా రాశావా?"

"ఆ."

"నాన్న ఏమంటున్నాడు? యూనివర్సిటీకి పంపుతాడటనా?"

"ఏమో మరి" అన్నాడు రాఘవరావు.

తాను చెప్పదల్చుకున్న విషయం ఎలా కదపాలో అర్థం కావటం లేదతనికి. శాస్త్రిగారు దుర్వాసుడు. తన మాటలో ఏమాత్రం తొట్రుపాటు వచ్చినా తనను నిర్దాక్షిణ్యంగా చెరిగేస్తాడు. పైగా ఆయనకు కూతురంటే వల్లమాలిన ఆపేక్షా, నమ్మకమూ. అందువల్ల ఆరంభం సరిగ్గా లేకపోతే .....

ముందే ఆలోచించుకురావలసింది అని తనమీద తానే విసుక్కున్నాడు రాఘవరావు.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?" అన్నాడు శాస్త్రిగారు.

"సారధి తెలుసా మామయ్యా?" అన్నాడు రాఘవరావు అదిరిపడి.

"తెలీకేం? నిన్ననో మొన్ననో మన ఇంటికి వచ్చాడు కూడా .... కుర్రాడు చాలా యోగ్యుడు."

రాఘవరావుకి చురుక్కుమంది. "తండ్రిని ఎదిరించి ఇల్లు విడిచి రావటం, గతిలేక ఎవరి పంచనో బట్టలు కుట్టుకుని బతకటం యోగ్యతకు లక్షణా లంటావా మామయ్యా? అతని తండ్రి పెద్ద తీర్థులస్వామిట. ఆయనకు లేని వ్యసనం లేదుట. తెలుసా?" అన్నా డతను ఆవేశంగా.

శాస్త్రిగారు నిర్ఘాంతపోయాడు. కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న లక్ష్మీనారాయణగారు ఆయన మేనత్తకొడుకు. అతడు సారధిని గురించి ఎంతో ఇదిగా చెప్పేవాడు. అతని మాటల్నిబట్టి సారధితో మాలతి స్నేహంగా ఉంటోందని తెలిసినా అభ్యంతరపెట్టలేదు. ఇలాంటివాడని తెలిస్తే అది సాగనిచ్చేవాడు కాదు. ఈ ముళ్ళకంప తనకెందుకు?

"అతని గుణాలు కూడా ఏమంత మంచివి కావు మామయ్యా. పెద్దవాడివి. అర్థం చేసుకో" అన్నాడు రాఘవరావు చివరి మాటగా.

"నేను కనుక్కుంటానులే రాఘవా! నువ్వెళ్ళు" అన్నాడు శాస్త్రిగారు పాలిపోయిన మొహంతో.

రాఘవరావు సంతృప్తిగా లేచి ఇవతలి కొచ్చాడు.

* * *

వ ంయగాన రాఘవరావు నోటి వెంట శాస్త్రిగారు విన్న విషయాలను మాలతి సారధి నోటి వెంట విన్నది—కృష్ణాతీరాన ఇసుకలో కూర్చొని.

సంధ్య చల్లగా వస్తున్నది. సూర్యుడి తీక్షణతకు వేడెక్కిన ధరిత్రి ఆవిరులు వెళ్లగక్కుతూ తనను క్షాళితం చేసుకొంటోంది. ఆ తరువాత ఆమె హృదయం తేలికవుతుంది. నిశిలో విశ్రాంతి తీసుకుని తిరిగి మరునాడు నిద్ర లేస్తుంది.

ఆ ధరిత్రి భరిస్తున్న మానవులూ అంతేనేమో?

తన జీవితాన్ని విప్పి చెప్పుకునేందుకు నేస్తాలు సారధికి ఉన్నారు. ఆ నేస్తాలే తనకు ఇంతవరకూ సహాయం చేశారు. అయితేనేం ? మాలతితో చెబుతూంటే హృదయం తేలికయినట్టయి పిచ్చి ఆనందం కలుగుతోంది. ఆర్ద్రత నయనాల్ని కమ్ముకుంటోంది.

"ఇందులో నా తప్పేమయినా ఉందంటావా మాలతీ ?" అన్నా డతను చివరికి.

చెమ్మగిలిన కళ్లను చెంగుతో ఒత్తుకుంది మాలతి. ఏం సమాధానం యిస్తుంది తాను ? బాధ్యత లనేవి మనిషికి ముఖ్యమే. కాని ఆ పేరుతో తనవారి సర్వ నాశనాన్ని సహించి వూరుకోవటం గర్హనీయంకాదా ? మనిషయి పుట్టాక ప్రతివారికీ కొన్ని నియమాలు, కట్టుబాట్లు ఉంటాయి. ఉండాలి. అవి తప్పి అధోగతికి పోతూంటే — ఆ వ్యక్తి కన్నతండ్రే కావచ్చు — వారించటం, దారికి రాకపోతే ఎదిరించటం తోడివారికి — అందులోనూ కుమారుడికి — విధ్యుక్త ధర్మమే కదా ?

అంతటి స్పృహా ఉన్న వ్యక్తి అత్యంత గౌరవ పాత్రుడు. శ్లాఘనీయుడు.

"ఇంక ఏం చేద్దా మనుకుంటున్నారు ?" అన్న దామె.

"ఏం చేసే దేముంది ? పాసయితే ఏదయినా ఉద్యోగం చూసుకుంటాను. ఈలోగా వీలయితే మానేసిన సంగీతసాధన మళ్లీ మొదలుపెడదా మనుకుంటున్నాను."

"మీ రిదివరకు నేర్చుకున్నారా ?"

"ఒక ఏడాది పాటు సాధన చేశాను. వెంకట రమణమూర్తిగారే ఉచితంగా చెప్పారు."

"మరి — కనీసం మన కాలేజీ రజతోత్సవం నాడన్నా పాడలేదేం ?" అన్నది మాలతి.

సారధి చిన్నగా నవ్వాడు.

"స్టేజిఫియరా ?"

"అలాంటిదే ! మిడిమిడి జ్ఞానంతో పాడితే శాస్త్రానికి శ్రోతలకు కూడా ద్రోహం చేసిన ట్లవుతుందని నా భయం !"

"అయితే ఈ నేపథ్యగాయకులంతా సంగీత విధు లయినాకనే పాడుతున్నా రంటారా ?"

"ఎవరి అభిప్రాయాలు వారి కుంటాయి. అదీగాక సినీమాలో నేపథ్యగాయకుడు చేసేది కేవలం సంగీత దర్శకుడి బాణీని అనుకరించటమే. ఆ పని శ్రావ్యమయిన కంఠం ఉన్న ప్రతివారూ చేయవచ్చు"

"మీరూ ఎవరిచేత నయినా బాణీలు కట్టించుకు పాడవచ్చునుగా ?"

"అంత తీరిక ఉంటే మధ్యలో సాధన మానేద్దునా ?"

మాలతి గుండెల్లో కలుక్కుమంది. అతని పట్టుదల ఎంత చేస్తున్నది ?

"ఇంతకూ మీ సావిత్రిని ఎప్పుడు పరిచయం చేస్తారు ?" అన్న దామె సంభాషణ మారుస్తూ.

"నీ ఇష్టం !"

"ఇప్పుడు వెళ్దామా ?"

"అభ్యంతరం లేదు."

"పదండయితే."

ఇద్దరూ లేచి ఒడ్డెక్కి రోడ్డుమీది కొచ్చారు. జట్కా మాట్లాడుకుని అతని ఇంటికి బయల్దేరారు.

"ఒక్క మాటియ్యాలి" అన్నాడు సారధి దోవలో.

"చెప్పండి" అన్నది మాలతి నవ్వుతూ.

"సావిత్రి గడుగ్గాయి. దాని మాట లేమీ పట్టించుకో కూడదు."

"అలాగే."

జట్కా ఆగింది. మాలతి ముందు దిగింది. చుట్టూరా అన్నీ చిన్న పెంకుటిళ్లు కనపడ్డాయి అక్కడ. జట్కా ఆగిన ప్రదేశానికి ఎదురుగా రోడ్డుకు పది గజాల దూరంలో చుట్టూ రక రకాల మొక్కలతో చిన్ని తోటా, ఆ మధ్యలో పరిశుభ్రంగా, ప్రశాంతంగా కనపడుతున్న కుటీరమూ ఉన్నాయి.

"పద మాలతీ" అన్నాడు సారధి అటు దారి తీస్తూ.

మాలతి మౌనంగా ఆ ఇంటిని పరికిస్తూ అతని వెనకాలే వెళ్లింది. కర్రలతో తయారయిన గేటును దాటి ఇంట్లోకి ప్రవేశించారు ఇద్దరూ.

"కూర్చో ఇప్పుడే వస్తాను" అన్నాడు సారధి చాపవేసి లోపలికి వెళ్లతూ. మాలతి చుట్టూ పరిశీలిస్తూ కూర్చుంది.

ఆ ఇంటిలో మొత్తం నాలుగు భాగా లున్నాయి. ఎడమవైపున భాగం తాళం వేసి ఉంది. గుమ్మాని కున్న తోరణాలూ అవీ బట్టి అందులో పూజలూ అవీ జరుగుతా యనుకుంది మాలతి. దాన్ని ఆనుకుని మరో గది ఉంది. అందులో దీపం వెలుగుతోంది. అది బహుశా వంటగది కావచ్చు. కుడిప్రక్క వసారాలాంటిదేదో వుంది. తాను కూర్చున్న గదిలో రెండు కాంపు కాట్లూ, శుభ్రమయిన గుడ్డ పరచివున్న ఒక బల్లా, దాని ముందు ఒక కుర్చీ ఉన్నాయి. గోడలకు నాలు గయిదు కాలెండ ర్లున్నాయి. గోడలన్నీ మట్టిగోడలు. అయినా శుభ్రంగా ఉన్నాయి.

"ఆశ్రమం —" గొణుక్కుంది మాలతి.

అరక్షణం తరువాత 'వంటిల్లు' లోంచి గెంతుకుంటూ ఏడెనిమిదేళ్ల పిల్ల బయటికొచ్చింది. మాలతిని చూసి ఆగి ఆమె వంక తీక్షణంగా చూడటం మొదలుపెట్టింది.

మాలతి నవ్వి "ఇలారా !" అన్నది.

ఆ అమ్మాయి చాప చివర కూచుని దృష్టి మరల్చకుండా "నీ పేరు మాలతా ?" అన్నది.

"వూ ! ఏం ?" అన్నది మాలతి.

కీళ్ల నొప్పులా ?

అమృతాంజనము
కొంచెం రాయండి

వెంటనే గుణం కనిపిస్తుంది
మీకు అమృతాంజనము ఎప్పుడు కావలసివస్తుందో మీకే తెలియదు. ఇంట్లో ఎప్పుడూ ఒక బుడ్డిని ఉంచండి. ఎంతైనా నమ్మకమైనది

అమృతాంజన్ లిమిటెడ్
14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు -4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ
JWT-AM 1098

నారసింహ లేహ్యాం
బంగారుతో చేరినది. మేహము, ఏకాకిత, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 200 పట్బి రు.3-8-0. పోస్టేజి రు.1-1-0
పి సి పి అండ్ కంపెనీ ఆయుర్వేద వమాజం. పెరిదేవి (PO) నెల్లూరుజిల్లా.

సుఖజీవిత సేవ
భారత "సిద్ధవైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.
"మెల్ మాయిల్ మందు"
ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి
భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలను పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి
మేహ... నివారణ నూనె, లేహ్యము.
డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్ మాయిల్ (P. O.) (N. A. Dt.) S. India.



అంతేనా?

"మామయ్య క్లాసా ?"

మాలతికి నవ్వు వచ్చింది. "కాదు అంతకన్నా ఓ క్లాసు తక్కువ" అన్నది.

"నేను అయిదో క్లాసు" అన్నది కబడ్దార్ అన్నట్లు ఆ అమ్మాయి.

మాలతి మనస్సులో ఇందాకటినించీ ఉన్న అనుమానాన్ని తీర్చుకోదలిచి "మీ అక్కయ్య ఇంట్లో లేదా ?"

"మా అక్కయ్యెవరు ?" అన్నదా అమ్మాయి భ్రుకుటి ముడిచి.

"సావిత్రి."

"నేనే సావిత్రిని" అన్న దా అమ్మాయి కుండబ్రద్దలు కొట్టినట్లు.

అప్రయత్నంగా, హఠాత్తుగా మాలతి మొహంలో వెలుగు ద్యోతకమయింది. సావిత్రి అంటే ఈ ఏడేళ్ల పిల్లా ?

సారధి తిరిగి వచ్చాడు. సావిత్రిని చూసి "అమ్మ పిలుస్తోంది వెళ్లవే" అన్నాడు.

ఆ అమ్మాయి మాలతి వంక చూసి "అత్తయ్య ఉత్త తెలివితక్కువది" అంటూ లోపలికి పరుగెత్తింది.

సారధి మాలతి మొహమొహాలు చూసుకున్నారు. 'అత్తయ్య' అన్న మాట ఇద్దరిలోనూ రివ్వు రివ్వు మని రొద చెయ్యసాగింది. అనిర్వచనీయమైన మధురానుభూతి — ఉక్కిరిబిక్కిరి చేసే ఇబ్బందితనం తనువుల్నీ, మనసుల్నీ సుడిగాలిలా వ్యాపసాగాయి.

సారధే ముందు మాట్లాడాడు. "ఉత్త గడుగ్గాయి పిల్ల" అన్నాడు వెలిసిపోయిన నవ్వు నవ్వుతూ. మాలతి కూడా నవ్వు తెప్పించుకుంది.

మరుక్షణాన ఆర్ద్రతతో బరువెక్కిన వారి హృదయాలు ఫక్కున నవ్వాయి. కళ్ళ నీళ్లు తిరిగాయి. "అంతా నవ్వేయ్యకండి. దాచుకోండి కాస్త" అంటూ సావిత్రి వచ్చింది. "ఏడిశావులే అల్లరిపిల్లా !" అంటూ సారధి ఆమె చేతిలోని పాల గ్లాసులు అందుకుని మాలతి కొకటి ఇచ్చాడు.

ఇద్దరూ పాలు తాగుతూంటే చూస్తూ కూర్చుంది సావిత్రి. సారధి గ్లాసు క్రింద పెడుతూ "ఏవిఁటే బుల్ టెరియర్ ?" అన్నాడు ఆ అమ్మాయిని చూసి నవ్వుతూ.

"నువ్వున్నావులే మహ బాగా" అన్నది ఆ అమ్మాయి.

మాలతి కూడా పాలు తాగెయ్యటంతో "లోపల పెట్టిరా కడిగి" అని రెండు గ్లాసులూ యిచ్చాడు సావిత్రికి సారధి. ఆమె అవి తీసుకుని వెళ్లిపోయాక "ఎలాఉంది మా ఇల్లు ?" అన్నాడు.

మాలతి చిన్నగా నవ్వుతూ "బాగానే ఉంది" అన్నది.

సారధి ఏదో అనబోతుండగా సావిత్రి తిరిగొచ్చి "అమ్మ నిన్నెందుకో రమ్మంటోంది" అన్నది.

సారధి లేచి లోపలికి వెళ్లాడు.

"మామయ్య వేసిన బొమ్మలు చూశావా ?" అన్నది సావిత్రి సారధి వెళ్లాక.

"మీ మామయ్య బొమ్మలు కూడా వేస్తారా"? అన్నది మాలతి సగం ఆశ్చర్యం సగం నవ్వుతో.

"బ్రహ్మాండంగా వేస్తాడు" అని లేచి డ్రాయర్లోంచి ఒక కట్ట డ్రాయింగ్ పేపర్లు తీసింది సావిత్రి. "చూడు" అన్న దవి ఆమె ముందు పడ పడేస్తూ.

మాలతి ఒక్కొక్కటి తీసి చూడసాగింది. అందులో ఎక్కువ భాగం ప్రకృతిచిత్రాలు. ఒకటో, రెండో పల్లె పడుచుల బొమ్మలున్నాయి. చిట్టచివరి బొమ్మను చూడగానే ఆమెకు షాక్ తగిలినట్లయింది.

అందులో ఒక పద్దెనిమిదేళ్ల అందమయిన అమ్మాయి నదీతీరాన కూర్చొని దూరాన మబ్బుల వైపు చూస్తోంది. కోలమొహమూ చారెడేసి కళ్లూ వెనుక పాములా మెలికలు తిరిగిన నల్లటి వేణీభరమూ అన్నీ కొట్టవచ్చినట్లు కనపడ్డాయి.

అన్నీ తన ....

సందేహంలేదు. అది తన బొమ్మే.

"అయితే ఆ కాలేజీ అమ్మాయి నువ్వేనన్న మాట ?" అన్నది సావిత్రి.

మాలతి ఉలిక్కిపడి కాయితాలు అన్నీ కట్టేసి "లోపల పెట్టు" అన్నది కంగారుగా.

సావిత్రి పగలబడి నవ్వసాగింది. ఆపిల్లకు మాలతి తరహా 'ఎంజాయబుల్' గా కనపడింది. ఇంత పిరికిదేం ? అన్నట్లుగా చూసింది ఆమె వైపు.

సారధి తిరిగి బయటకు వచ్చాడు. "ఏమిటే ఆ నవ్వులు పిచ్చిదానిలా ? అమ్మ పిలుస్తోంది లోపలికి పో" అన్నాడు సావిత్రిని చూసి.

ఆ పిల్ల నవ్వుతూనే లోపలికి పోయింది.

"ఏమిటి నవ్వుతోంది ?" అన్నాడు సారధి.

ఏం చెబుతుంది ?

పళ్లెం చేత్తో పట్టుకుని సావిత్రి, ఒక నడి వయస్సు స్త్రీతో అక్కడికి తిరిగి వచ్చింది. ఆ పళ్లెంలో ఒక రవికెల గుడ్డా, అరటిపళ్లూ పసుపూ కుంకం పొట్లాలూ వున్నాయి.

"బొట్టు పెట్టి అవి ఇయ్యవమ్మా" అన్న దామె సావిత్రితో.

"ఎందుకండీ ఇవన్నీ" అన్నది మాలతి.

"అయినింటి ఆడపడుచువు. ఆదరించడం మా ధర్మం. తీసుకో" అన్నదామె ఆప్యాయంగా.

సావిత్రి బొట్టు పెట్టి పళ్లెం చేతి కిచ్చింది. "పళ్లెం మాకే" అన్నది పకపకమంటూ.

"అల్లరిపిల్లా !" అన్నాడు సారధి కుహనా కోపంతో.

"అన్నదమ్ములూ అప్పచెల్లెళ్లూ ఉన్నారామ్మా?" అన్నది పెద్దావిడ.

"మా శారదక్కయ్యకు ఫ్యామిలీ ప్లానింగు ఇష్టంలేదు మాలతీ! పదిమంది పిల్లలు లేని ఇల్లూ ఇల్లేనా అంటుంది" అన్నాడు సారధి నవ్వుతూ.

"అవునమ్మా. చేసుకోగల ఓపికా, స్తోమతూ ఉంటే పిల్లలుండటంకన్నా ఆనందం ఏముంది ?" అన్నది శారదాంబ.

"ఒక్క అన్నయ్య ఉన్నాడు. కాకినాడలో ఇంజనీరింగు చదువుతున్నాడు" అన్నది మాలతి.

"పెళ్లయిందా ?"

"ఇంకా లేదు."

"నీ పెళ్లి అయినాక చేస్తారేమోలే !" అన్నది శారదాంబ.

మాలతి సిగ్గుతో తల వంచుకుంది.

కొన్ని క్షణాల మౌనం తరువాత "చీకటి పడుతున్నది. వెళ్లొస్తానండి" అన్నది మాలతి.

శారదాంబ మళ్లీ రమ్మని చెబుతూ వాకిలి దాకా వచ్చింది. సావిత్రి మాత్రం "ఎవరికోసం వస్తుందిలే" అన్నది. ఆమె నెత్తిమీద చిన్న దెబ్బ వేసి రవికల గుడ్డా, పసుపు, కుంకం కట్టిన పొట్లమూ, అరటిపళ్లూ పట్టుకుని మాలతితో రోడ్డుమీదికి వచ్చాడు సారధి.

శారదాంబ ఉంటానని చెప్పి సావిత్రితో లోపలికి వెళ్లిపోయింది.

చీకటి దాదాపు మూసుకుంది. రోడ్డుమీద జన సంచారం పల్చబడుతోంది. వెన్నెలా పూల పరిమళమూ మందమందంగా ప్రసరిస్తున్నాయి.

రిక్షా పిలిచాడు సారధి.

"రేపు మా ఇంటి కోసారి వస్తారా ?" అన్నది మాలతి నేలవంక చూసి కాలి బొటనవ్రేలితో స్లిప్పర్సు రాస్తూ.

"బదులు తీరుద్దామనా ?" అన్నాడు సారధి నవ్వుతూ.

"వూరికేనే."

"వీలుండదేమో ! లక్ష్మీనారాయణగారు రెండుకో రేపు రమ్మన్నారు. ఆ పని లేకపోతే వస్తాను" అన్నాడు సారధి.

మాలతి రిక్షా కదిలింది. జరిగిందంతా ఆమెకు మనోహరంగా గుర్తు రాసాగింది. సందేహాలన్నీ తీరిపోయాయి. నాన్న తన మాట కాదనరు. కాని చెప్పగలగాలి. అంతే !

రిక్షా మలుపు తిరిగాక సారధి ఇంటివేపు మరలాడు. అనుబంధాలు ఎంత చిత్రంగా ఏర్పడతాయి ? ఈ వూరు రాకముందు శారదాంబ ఎవరో తనకు తెలీదు. ఆమె తనకు అక్కగారయింది. తన సాధనలో మార్గదర్శి అయింది. మాతృప్రేమను చూపించింది.

ఇప్పుడు మాలతి.....

అతనికి నిట్టూర్పు వచ్చింది. తగని ఆశలు దుఃఖహేతువులు. ఆమెతో తనకు కలిగిన స్నేహమే చాలు. అంతకన్నా ఎక్కువ కోరితే ఈ మధురిమ అంధకారంగా, ఆవేదనగా మారిపోవచ్చు.

అది తాను భరించలేడు.

* * *

గడియారం ఎనిమిది కొడుతూండగా "ఎక్కడికి పోయిందో ఏమన్నా తెలుసునటే ?" అన్నాడు శాస్త్రిగారు నాలుగోసారి వంటింట్లో ఉన్న భార్య నుద్దేశించి.

"తెలీదండీ" అన్న దామె సగం విసుగుగా.

కుర్చీలోంచి లేచి వరండాలోకి వచ్చా డాయన. సాయంకాలమే రాఘవరావు చెప్పిపోయిన విషయాలు ఆయనలో క్షణక్షణానికీ తిరగతోడ బడు

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్ మద్రాసు-17

నమ్మకమైన
దంపుడుబియ్యం
«శ్రీ విజయ»
రైస్ కంపెనీలో
లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ నెం. 704

సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమును సంతానమును కలుగజేయును. అన్ని షాపుల్లో దొరకును. వెల 2-8-0
కృష్ణా లేబరేటరి బెజవాడ

ఇంటిల్లిపాదికి ఆనందం చేకూర్చే

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి !

PAKCO ప్యాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు

Grams: LAMP **K. S. SHIVJI & CO,** (Estd 1903)
Phone:3617 పోస్టుపాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.



SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 2 GRAMS "ORCAS" (ESTD 1946) PHONE.55357
(ADVT PERMITTED UNDER G O MS NO 1121 HEALTH)

ఆంతేనా?

తున్నాయి. చదువుకుంటుందనీ సరదాలు తీరుతాయనీ (ఎవరివి ?) కాలేజీలో జేర్పించాడు తాను కూతుర్ని. కాని పరిణామం ఇలాగ తయారయి గుండెలు మండుతా యనుకోలేదు. మొగపిల్లలతో మాట్లాడడం అనర్థం కాకపోవచ్చు. కాని వయసొచ్చిన పిల్ల ఇలా షికార్లు చేస్తూంటే తన పరువూ ప్రతిష్ఠ ఏంకాను ?

అసలింతకీ తప్పు తనదే నేమో ?

వయస్సే మనిషిలో అన్ని మార్పులూ తీసుకొస్తుంది. మాలతి యౌవనంలో అడుగు బెడుతోంది. లోకం మహాసౌందర్యవంతంగా ఆకర్షకంగా కనబడే వయస్సది. పూర్వపు మనుషుల సంగతేమో గాని — నైతికస్థాయీ మానసిక శారీరక స్థాయీ దిగజారిపోయిన ఈ రోజుల్లో చెల్లించటం అసాధ్యమూ, అబ్బురమూ కాదు. సారథితో ఆమె స్నేహం ముదిరితే ....

శాస్త్రిగారు ఆలోచనల్లోనుంచి బయటపడి వీధి గుమ్మంవేపు చూశాడు. మాలతి రిక్షా దిగి వస్తోంది.

"ఇంతసేపూ ఎక్కడున్నావే ?" అన్నాడాయన ఆమె చేతిలో పొట్లాన్ని గమనిస్తూ.

"విజయసారథిగారింటికి వెళ్ళాను" అన్నది మాలతి మామూలుగా.

గుండుపెట్టి కొట్టినట్లయింది శాస్త్రిగారికి. మాలతి వెనక సావిట్లోకి వచ్చి "చదువు చెప్పిస్తున్నందుకు నువ్వు చేస్తున్న ఘనకార్యం ఇదన్నమాట ?" అన్నాడాయన కోపంగా.

తండ్రిలో మార్పు చకితురాల్ని చేసింది మాలతిని. "ఇల్లు చూద్దుగానివి రమ్మంటే వెళ్ళాను" అన్నదామె నేల చూపులు చూస్తూ.

"ఏం అవసరం వచ్చింది ?"

"ఆయన రమ్మన్నారుగదాని ...."

పెరుగుతూన్న కోపాన్ని దిగమింగాడు శాస్త్రిగారు. తప్పంతా తనదేమో నన్న శంక ఆయన గుండెలో రొదచెయ్యసాగింది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు హద్దు లుంటాయనే జ్ఞానం తన కూతురికి లేకుండా చేసింది కూడా తానే. ఇంత చదువూ చదివి గెజిటెడ్ ఆఫీసరుగా రిటైరయిన తన అనుభవమూ, జ్ఞానమూ ఇలాగయిపోయాయా ?

అయినా ఇంకా పరిస్థితులు చెయ్యిజారి పోలేదేమో ? అనవసరంగా తాను బయటపడితే అవాంఛనీయమైన పరిణామాలు కలుగవచ్చు.

"ఆ చేతిలో పొట్లాం ఏవిటి ?" అన్నాడాయన చివరికి.

"అతని అక్కగారు పసుపు కుంకం, రవికల గుడ్డా ఇచ్చారు" అన్నది మాలతి.

"ఇహ నెప్పుడూ నాతో చెప్పకుండా అతని ఇంటికి వెళ్ళకు. అలాంటి లోఫరుతో నువ్వు తిరగకూడదు."

శరాఘాతంలా తగిలాయీమాటలు మాలతికి. తండ్రిలోని ఈ భాగం ఆమె కింతవరకూ అనుభవం కాలేదు. అతను లోఫరా ? అతని వినయాన్ని, మంచితనాన్ని మెచ్చుకున్న తన తండ్రేనా ఆమాట అనేది ?

"ఆ పాట్లాం రేప్పొద్దున అతనికి పంపించెయ్యి" అన్నాడు శాస్త్రిగారు తిరిగి.

"ఆయన నొచ్చుకుంటారేమో ?" అన్నది భయపడుతూ భయపడుతూ మాలతి.

అంతదాకా అణగిఉన్న కోపం శాస్త్రిగారిలో ప్రజ్వరిల్లింది. ఆవేశంతో ఆయన సారధిని నానా రకాలుగా దూషించాడు. మాలతిని ఛీదరించుకున్నాడు. చివరికి "నీలాంటిదానికి కాలేజీ చదువు లెందుకు ? మానెయ్యి. ఎవడ్నో ఒకడ్ని కట్టుకుని కాపరం చేద్దువుగాని" అన్నాడు.

మాలతి కన్నులు అశ్రుసిక్తా లయినాయి. గుండె లవిసిపోసాగాయి. కూర్చుకున్న ఆశలన్నీ కూలిపోతుంటే, శోకమూర్తిలా తన గదిలోకి పోయి మంచంమీద పడిపోయిం దామె.

మరునాడు ఉదయం శాస్త్రిగారు లక్ష్మీనారాయణగా రింటికి వెళ్ళాడు. ఆయనలో సారధిమీద కోపమూ, అసహ్యమూ గూడు కట్టుకుపోయాయి. పయోముఖవిషకుంభం అనుకున్నాడు.

జరిగిందంతా బావమరిదితో చెప్పాడు.

లక్ష్మీనారాయణగారు మౌనంగా విన్నాడు. ఇటువంటిదేదో జరుగుతుందని ముందుగానే వూహించా డతను. కాని ఇంత తొందర్లో ననుకో లేదు.

"సారధి సంగతి నీకు తెలుసు కదా బావా ?" అన్నాడు.

"అలా అనుకునే ఇంతదాకా తెచ్చుకున్నాను. ఇహ వాడి సంగతి నా దగ్గర ఎత్తకు. నా పొరపాటులో నీకూ భాగం ఉంది. గనుక యీ బాధ్యత నీమీద వేస్తున్నాను. అతనూ మాలతీ ఇకమీద కలుసుకోవటానికి వీలులేదు. అతన్ని పిలిపించో అతని ఇంటికి వెళ్ళో ఈ విషయం స్పష్టంగా చెప్పు" అన్నాడు శాస్త్రిగారు.

"అతనేమన్నా నా పోషితుడా ? వినకపోతే .... ?"

శాస్త్రిగారు అనుమానంగా "నీకూ ఇందులో ప్రమేయం ఉందా ?" అన్నాడు

"ఇంతవరకూ లేదు .... నాకు తెలీకడుగుతాను బావా ! సారధి తప్పేమిటి ? ఈ రోజుల్లో చాలామంది యువకుల్లో లేని గుణాలు అతనిలో ఉన్నాయి. అంతటి సున్నితమనస్కుణ్ణి కేవలం రాఘవరావు మాటలమీద ఆధారపడి నిందించటం అనుచితం అంటాను. రాఘవరావు ఎవరో నీకు తెలుసు. అతని నిర్ణయాలు నీబోటి విజ్ఞుడికి శిరోధార్యాలు కావటం శోచనీయం."

"ఏమయినా నాకు ఇష్టం లేదురా ! బరి తెగించి ఖట్టలు కుట్టుకుని బతుకుతున్నవాడు. పైగా అతని కుల మేమిటో గోత్ర మేమిటో తెలీదు. ఆ తండ్రి తిక్కలశంకరుడని, శ్రీకృష్ణుడనీ చెబుతున్నారు ...... అసలయినా ఈ ముళ్ళకంప తప్ప మరో సంబంధం దొరకదా మనకు ?"

" మాలతి ఇష్టాయిష్టాలతో పనిలేదా ?"



చిత్రకారుడు—పి. నాగాంజనేయులు (మద్రాసు)

శాస్త్రిగారు అసహనంగా "ఈ వాదాలన్నీ అనవసరం లక్ష్మణ్ ! వాడికీ దీనికీ పెళ్ళి కావటానికి వీల్లేదు. ఇందుకు నువ్వు వూనుకోకా తీరదు....నా దృష్టిలో ఇప్పటికే ఒక సంబంధం ఉంది. సాధ్యమైనంత తొందర్లో ఆ పెళ్ళి కాస్తా చేసేస్తాను. అంతే" అన్నాడు.

ఆయన దృష్టిలో ఉన్న సంబంధం ఏదో లక్ష్మీనారాయణ గారికి తెలీకపోలేదు.

"ఇదే నీ ఆఖరి నిర్ణయమా ?"

"అంతే."

"సరే అయితే."

శాస్త్రిగారు ఇంటికి తిరిగి వచ్చాడు. అన్నపూర్ణమ్మగారు వచ్చి "మాలతి ఒళ్ళు పేలిపోతూందండీ ! జ్వరం విపరీతంగా ఉంది" అన్నది ఆందోళనగా.

"డాక్టరును తీసుకొస్తాను" అన్నా డాయన నిబ్బరాన్ని సాధించుకుంటూ.

ఆ జ్వరం అలాగే అయిదు రోజులు సాగింది. ఈ అయిదు రోజుల్లోనూ శాస్త్రిగారు కూతుర్ని అంటిపెట్టుకునే ఉన్నారు. ఆయనకు ఆమె అంటే ప్రాణం. ఆమె భవిష్యత్తును గురించి ఎన్నో ఆశలూ, వూహలూ పెంచుకొన్నా డాయన. ఆడపిల్ల భవిష్యత్తు పెళ్ళి అనే నమ్మకం ఉన్నవాడే అయినా ఆమెను విద్యావంతురాల్ని చేసి తన కుమార్తె శారదా రూపమనిపించుకోవాలని ఆయన తాపత్రయపడ్డాడు. కాని ఆశయసిద్ధి ఎవరికో గాని కలగదు. తాను ఓడిపోయాడు.

అందుకే వివాహమయినా ఘనంగా జరిపించి తన ఆశయాన్ని తీర్చుకోవాలి. దురదృష్టకరమయిన ఈ పరిణామం ఎంతోకాలం నిలిచేది కాదు. ఆమె అతన్ని త్వరలోనే మర్చిపోతుంది. అందుకు తోడుగా కాలేజీకి ఇప్పుడు వేసవి సెలవులు. తిరిగి కాలేజీ తెరిచేలోగా లక్ష్మీనారాయణను ఒప్పించి వివాహం చేసివేస్తే అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయి. అంతే ?

కాని అతను ఒప్పుకుంటాడా ?

అతని తల్లి తనకు మేనత్త. ఆమె తన కోరికను కాదనదు. ఆమె గీచిన గీటు దాటనివాడు లక్ష్మీనారాయణ. స్వగ్రామంలో ఉన్న ఆమెను పోయి కలుసుకుని మాట్లాడి రావాలి.

ఆరవ రోజున మాలతి జ్వరం తిరుగుముఖం పట్టింది. ఆమెకు పథ్యం పెట్టి ఆమె కాస్త కోలుకున్నాక వెళదామని నిర్ణయించుకున్నాడు శాస్త్రిగారు.

ఆ మర్నాడు ఉదయం ఎనిమిది గంటల వేళ బట్టలు వేసుకుని శాస్త్రిగారు బయటికి బయలుదేరబోతుండగా వాళ్ళు ముగ్గురూ బండి దిగారు. అందులో ఒక నడి వయసు మొగవాడూ, అంతకన్నా కొంచెం చిన్నదిగా కనబడే ఒక స్త్రీ, మరొక పద్దెనిమిది ఇరవయి ఏళ్ళ అమ్మాయి ఉన్నారు. వాళ్ళను చూడడంగానే శాస్త్రిగారి ముఖం విప్పారింది.

"ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు ? రండి రండి" అన్నా డాయన సాదరంగా.

వాళ్ళు ముగ్గురూ లోపలికి వచ్చారు.. శాస్త్రిగారు గబగబా లోపలికి వెళ్ళి భార్యతో "మా రాజా కుటుంబం వచ్చారు అన్నపూర్ణా ! ఆడవాళ్ళ కేం కావాలో కాస్త చూసి కాఫీ కలిపి పంపించు. నేను వాడితో మాట్లాడుతూంటాను" అని. చెప్పాడు. ఆ తరువాత ఆవిడనూ, అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళి తిరిగి హాల్లోకి వచ్చాడు. 'రాజా' గారు పడక కుర్చీలో జారగిలబడి కూర్చున్నాడు.

"ఏమిట్రా ? విశేషాలు ?" అన్నాడు శాస్త్రిగారు.

"అన్నీ విశేషాలే. నా సంగతికన్నా ముందు నీ సంగతి చెప్పు. అమ్మాయికీ, అబ్బాయికీ పెళ్ళి చేశావా ? పిల్లలా ?"

"లేదు. ఇప్పు డిప్పుడే సంబంధాలు గురించి ఆలోచిస్తున్నాను. మాలతి మూడేళ్ళ కోర్సు మొదటి సంవత్సరం చదువుతోంది. రామకృష్ణుడు కాకినాడలో చదువుతున్నాడు."

"సెలవులు కాబోలు, రాలేదా ?"

"ఏదో ఎక్స్‌కర్షన్ వుందని వెళ్ళాడు. రావాలి."

'రాజా' గారు సాలోచనగా "తమాషాగా ఉంటుంది

(54వ పేజీ చూడండి)

శాస్త్రీ. ఇద్దరం ఒకనాడు ప్రాణమిత్రులుగా మెలిగాం. పెళ్ళిళ్ళయాయి. అంతే. ఎవరి దోవ వారి దయింది. ఇలాగే అయిదేళ్లకో, ఆరేళ్లకో ఒకసారి కలుసు కోవటం మళ్లీ దూరమవటం జరుగుతోంది. ఆనాటి సాన్నిహిత్యం మళ్లీ రాదా అనిపిస్తోంది. అయినా రిటైరయిపోయావుగదా, వైజాగ్ వచ్చెయ్య రాదూ ? ఇద్దరం కలిసే ఉండొచ్చు" అన్నాడు.

"ఆలోచిస్తాను" అన్నాడు శాస్త్రిగారు నవ్వుతూ. కాఫీ గ్లాసులు పట్టుకుని మాలతి వచ్చింది. తన కందించిన గ్లాసు తీసుకుంటూ "అలా ఉందేమోయ్ నీ కూతురు ?" అన్నాడు 'రాజా' గారు.

"నిన్నటి దాకా జ్వరం."

"ఇవాళ పనులు చేయిస్తున్నా వన్నమాట ? నిజంగా నువ్వు రాక్షసుడివిరా శాస్త్రీ !"

శాస్త్రిగారు చిన్నగా నవ్వి వూరుకున్నాడు.

కాఫీ గ్లాసు కింద పెట్టి "కుశలప్రశ్నలు అయి నాయి గనుక అసలు విషయంలోకి వస్తాను. నీతో ఒక పెద్ద పని ఉంది. శాస్త్రీ! నీ సహాయం కావాలి" అన్నాడు 'రాజా' గారు.

"మామూలేగా ? చెప్పు" అన్నాడు శాస్త్రిగారు.

"ఈ వూళ్లో కాలేజీలో వేమవరపు లక్ష్మీనారాయణ అని ఓ కాలేజీ లెక్చర రున్నాడు. అతనికి మా శ్రీదేవిని ఇవ్వమని ఆ మధ్య మా చుట్టం ఒకడు సజెస్ట్ చేసి పెళ్లి చూపులకు కూడా వాళ్లను సిద్ధం చేశాడు. అతను వైజాగ్ రావడంకన్నా మేం ఇక్క డికి రావటమే అన్నివిధాలా హాయి అనే ఉద్దేశ్యంతో వచ్చాము. ఆ తతంగం మీ యింట్లో ఏర్పాటు చేయించాలి."

కలవరాన్ని అణుచుకుంటూ "అంతేకదా? చూద్దాంలే ?" అన్నాడు శాస్త్రిగారు.

"వీలయినంత తొందర్లో నేను వెళ్లిపోవాలి. వైజాగ్‌లో చాలా అవసరమయిన పనులున్నాయి. ఈ సాయంత్రమే ఈ తతంగం అయిపోతే మరీ మంచిది."

"నీకు పను లేమిటోయ్ ? పెట్టి పుట్టిన వాడివి. అవునుగాని రాజా ! తీర్థప్రసాదాలజోలి మానేశావా ?" అన్నాడు శాస్త్రిగారు కుతూహలంగా.

"ప్రసాదాలు ఎప్పుడో మానేశాను శాస్త్రీ! నిడాది నుంచీ మా ఆవిడ పోరు పడలేక తీర్థం కూడా మానేశాను. ఇప్పుడు క్లబ్బులో చదరంగమే అన్నిటి కొరతా తీరుస్తోంది" అన్నాడు 'రాజా' గారు.

"వృద్ధనారీ పతివ్రతా అన్నారు .... అది సరే కాని నీకూ మావాడి వయస్సు కొడుకొకా డుండా లను కుంటాను. ఏం చేస్తున్నా డతను ?"

'రాజా' గారు జవాబు చెప్పేలోగా లోపలి నుంచి పనిమనిషి వచ్చి "నీళ్ళు కాగా యయ్యగోరూ ! తోడ మంటే తోడతాను" అన్నది.

"స్నానానికి లేస్తావా ?" అన్నాడు శాస్త్రిగారు మిత్రుడితో.

"ఆ" అన్నాడు 'రాజా' గారు.

మిత్రుడిని స్నానాలగదికి పంపి శాస్త్రిగారు తిరిగి హాల్లోకి వచ్చాడు. ఆయనలో రకరకాల ఆలోచనలు కలుగసాగాయి. 'రాజా' బాగా ఉన్నవాడు. బాగా 'ఇవ్వగల' వాడు కూడాను. లక్ష్మీనారాయణ శ్రీదేవిని కాదనే అవకాశాలేమీ లేవు. ఎందుచేత

అంతేనా?

(23వ పేజీ తరువాయి)

నంటే అందచందాల్లో చదువులో మాలతికి ఏవిధంగానూ తీసిపోదామె.

అంటే తాను మరో సంబంధం చూడా లన్న మాట.

ఆ సంబంధం 'రాజా' కొడుకే అయితే మహా భేషుగ్గా ఉంటుంది. వాడు తన మాట తీసె య్యడు. వాడికి దుర్వ్యసనాలు ఉన్నమాట నిజమే. కాని వాడు దుర్మార్గుడు కాడు. కొడుకును వెన కెప్పుడో చూశాడు తాను. అంతగా గుర్తు లేక పోయినా శ్రీదేవిని బట్టి ఆలోచిస్తే బాగానే ఉంటా డనిపిస్తోంది. గనుక లక్ష్మి సంబంధం వాడికే కుదిరినా తనకు బెంగ లేదు. అంతే !

> కోర్టులోకి తీసుకురాబడిన పాతముద్దాయిని జడ్జీ ఇలా అడిగాడు.
>
> "ఎందుకోయి! మళ్ళీ వచ్చావు?"
>
> "ఇద్దరు పోలీసులు తీసుకొచ్చారండి"
>
> "ఎందుకు? తాగినందుకేనా?"
>
> తకమనివచ్చింది సమాధానం—
>
> "అవునండి! ఇద్దరూ తాగే ఉన్నారండి" - అని.
>
> బి. హరగోపాలరావ్ (మెత్రా-రాంచీ)

స్నానం అయి ఇవతలికి వచ్చిన 'రాజా' గారు "ఏమిత్రా ? అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్ ?" అన్నాడు మిత్రుడ్ని చూసి.

"ఏం లేదు" అన్నాడు శాస్త్రిగారు తేరుకుని.

"ఆ లక్ష్మీనారాయణగారి ల్లెక్కడో తెలుసా? ఇప్పుడు వెళ్లి మాట్లాడి వద్దాం" అన్నాడు 'రాజా' గారు.

"పద."

ఇద్దరూ బయలుదేరి లక్ష్మీనారాయణగా రింటికి వచ్చారు. కూర్చున్నాక తాము వచ్చిన పని టూకీగా తెలియజేశాడు శాస్త్రిగారు.

"మా ఉత్తరం అందిం దనుకుంటాను" అన్నాడు 'రాజా' గారు ముక్తాయింపు ఇస్తున్నట్లు.

"అందింది. అమ్మ కూడా రాత్రే వచ్చింది. రావడానికి మా కేమీ అభ్యంతరం లేదు" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

"అయితే ఈవేళ తిథి, వారం బాగానే ఉన్నాయి. సాయంత్రమే ఏర్పాటు చేస్తాము" అన్నాడు 'రాజా' గారు.

"మీ ఇష్టం."

"అమ్మ లోపల ఉందేమిరా ?" అన్నాడు శాస్త్రిగారు.

"గాంధినగరం వెళ్లింది. ఆమెకీ నాకుమల్లేనే సారధి అంటే విపరీతమయిన అపేక్ష. అతను వారం రోజు లయింది కనబడి. వాళ్ల అక్కయ్యనూ, వాళ్లనూ చూసి వస్తానని వెళ్లింది" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

సారధి పేరు వినగానే శాస్త్రిగారు కంగారు పడ్డాడు. అతని భోగట్టా — ఎంత కొంచమైనా— 'రాజా' తెలుసుకోవటం మంచిదికాదు. ఆయ నీ మాట మార్చబోయే టంతలోనే "సారధి ఎవరూ ?" అన్నాడు 'రాజా' గారు.

"నా స్టూడెంటు లెండి !" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

"ఇహ మేం వెళ్లొస్తాం లక్ష్మీ ! అమ్మ రాంగానే చెప్పు. సాయంత్రం యిద్దరూ మా యింటికి రండి.. అదృష్టవంతుడివిలే ! కుబేరుడి వంటి మావగారూ శ్రీ మహాలక్ష్మి వంటి భార్యా దొరకబోతున్నారు" అన్నాడు శాస్త్రిగారు లేస్తూ.

లక్ష్మీనారాయణగారు నవ్వుతూ వీధి దాకా వచ్చాడు. "ఇహ నేను ఉంటాను" అన్నాడు వీడుకోలుగా.

"వెళ్లొస్తాం" అన్నాడు 'రాజా' గారు.

లక్ష్మీనారాయణగారు నమస్కరించారు.

దోవలో శాస్త్రిగారు తన సోది కొంత వెళ్ల బోశాడు. మాలతికి పెళ్లీడు వచ్చిందనీ చదువు మానిపించి పెళ్లిచేద్దా మనుకుంటున్నాననీ చెప్పాడు.

"అదేం దుర్బుద్ధిరా ! మధ్యలో చదువు ఆపటం ఎందుకు ?" అన్నాడు రాజా' గారు.

"నీకు తెలీదులే. ఆవిడగారి చదువు పూర్త యితే ఏ ఎమ్మేవో కావాలంటుంది. నేను నీలాగా బంగారు పిచ్చుకను కాదుగదా ? ఈ రోజుల్లో ఎమ్మే ఖరీదు చచ్చు సంభావన పదిహేనువేలు!" అన్నాడు శాస్త్రిగారు.

"పోకిళ్ళు బోకు !" అన్నాడు శాస్త్రిగారితో 'రాజా' గారు.

"అలాగే ఉంటుందిలే నీకు" అన్నాడు శాస్త్రి గారు.

బండి శాస్త్రిగా రింటి దగ్గర ఆగింది. 'రాజా' గారిని వారించి బాడుగ తానే చెల్లించి మిత్రుడితో సహా ఇంట్లోకి వచ్చాడు శాస్త్రిగారు. తమ గదిలో కూర్చున్నాక "మరి ఈ సంబంధం కుదిర్చి నందుకు ఏమిస్తావురా బహుమానం ?" అన్నాడు శాస్త్రిగారు నవ్వుతూ.

"నువ్వు కోరింది. అవునుగాని అతను నీకు చుట్టమా ?" అన్నాడు 'రాజా' గారు.

"మా మేనత్తకొడుకు" అన్నాడు శాస్త్రిగారు.

మాలతి గుమ్మంలోకి వచ్చి "వంటయింది నాన్నా. భోజనాలకి లేవొచ్చు" అన్నది.

శాస్త్రిగారు లేచి "ఇప్పుడే వస్తాను రాజా!" అంటూ కూతురు వెంటే వంటింట్లోకి వచ్చాడు.

అన్నపూర్ణమ్మగారు కూతుర్ని "వదినగారు అమ్మాయి కూడా తినేస్తారేమో కనుక్కోవమ్మా" అని చెప్పి పంపి భర్తతో "ఏమయింది వెళ్లిన పని ?" అన్నది.

"ఏంటే ! ఏఁవిటి నీ కూతురు అలా ఉంది ?" అన్నాడు శాస్త్రిగారు.

"మీ రటు వెళ్లగానే సారథి వచ్చాడు" అన్నది. అన్నపూర్ణమ్మ.

"ఎందుకు ?" అన్నాడు కోపంగా శాస్త్రిగారు.

"అతని కేదో మెడికల్ కంపెనీలో అకౌంటెంటు ఉద్యోగం వచ్చిందట. అది చెప్పి పోదామని వచ్చి వాళ్ల అమ్మనూ, చెల్లెల్నీ చూసుకు వెళ్లాడు" అన్నది అన్నపూర్ణమ్మగారు.

"అమ్మా చెల్లెలూ ఎవరు ?" అన్నాడు విభ్రాంతితో శాస్త్రిగారు.

"అతను మీ రాజశేఖరరావుగారి కొడుకుట" అన్నది అన్నపూర్ణమ్మ.

* * *

"రసగంధాయంలోకి వచ్చామన్న మాట ?" అన్నాడు లక్ష్మీనారాయణగారు సారథి చెప్పిందంతా విని.

రిక్షా జనాన్ని తప్పించుకుంటూ పరుగెత్తుతోంది. సన్నగా పొద్దున జల్లు పడటం మూలంగా వాతావరణం మరీ వేడిగా లేదు. జనం చెమటలు తుడుచుకుంటూ తిరుగుతున్నారు. కాఫీహోటళ్ల రేడియోలు మోగిపోతున్నాయి.

"నే నక్కడికి రావడం బాగుండదేమో మాస్టారూ ?" అన్నాడు సారథి.

"కబుర్లు చెప్పకు పంతులూ ! అలా అనుకునేవాడివి పూర్ణించి రాంగానే అక్కడి కెందుకు వెళ్లావు ?" అన్నాడు లక్ష్మీనారాయణగారు నవ్వుతూ.

"అప్పుడు నాన్నా వాళ్లూ వచ్చారని తెలీదు గదా ?"

"పాపం .... ఇల్లొచ్చింది. దిగు" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

రిక్షా ఆగింది. ఇద్దరూ దిగారు. వీధి వరండాలో రాజశేఖరరావుగారు, శాస్త్రిగారు నిలబడి ఉన్నారు. సారథిని చూడగానే రాజశేఖరరావుగారు ఏమీ మాట్లాడకుండా వూరుకున్నాడు. శాస్త్రిగారు మాత్రం "పంక్చువాలిటీ అంటే ఇలా గుండాలిరా లక్ష్మీ !" అన్నాడు నవ్వుతూ.

"సహవాసదోషం బావా" అన్నాడు లక్ష్మీనారాయణగారు సారథిని చూపిస్తూ.

నలుగురూ లోపలికొచ్చి హాల్లో కూర్చున్నారు. అప్పటికే బల్లమీద నాలుగు పళ్లెంలలో ఫలహారాలు పెట్టి ఉన్నాయి. అప్పటికి తెప్పరిల్లిన రాజశేఖరరావుగారు "టిఫిన్ తీసుకోండి" అన్నాడు.

"మా అమ్మ రాలేదా ?" అన్నా డాతడు నవ్వుతూ.

"ఏం ?" అన్నాడు శాస్త్రిగారు.

"కలికితే అతక దంటుందిలెండి. అందుకని". శాస్త్రిగారు నవ్వాడు. రాజశేఖరరావుగారూ చిన్నగా నవ్వాడు.

"ఈ సంబంధం విషయంలో ఆ పట్టింపు లేదులేరా అబ్బాయ్ !" అన్నది లక్ష్మీనారాయణ గారి తల్లి లోపలినుంచి.

"ఎందుకనో ?"

"సారథి చెల్లెలని తెలిసిపోగానే సంబంధం ఖాయ మయిపోయిందిగదా ?"

"పోయింటే" అన్నాడు లక్ష్మీనారాయణ గారు అతని వంక చూసి.

సారథి మవునంగా టిఫిన్ తినసాగాడు. తండ్రి వంక సూటిగా చూడలేకపోయాడు. నాలుగు సంవత్సరాల క్రితం ఆయన వ్యసనాలు మానుకోమని పోట్లాడి ఆయన మానుకోకపోతే తాను ఇల్లువిడిచి , వచ్చేశాడు. ఈనాడు ఆయనలో పూర్తి మార్పు కనబడుతోంది. తన ఆశయం నెరవేరింది.

అతను క్రీగంట తండ్రివంక చూసి తల పక్కకు తిప్పేసుకున్నాడు. ఆయన కొడుకువంకే చూస్తున్నాడు.

లక్ష్మీనారాయణగారు రహస్యం చెబుతున్నట్లు "ఈ రెండో పెళ్లి చూపులు బాగున్నాయికదూ బావా ?" అన్నాడు రాజశేఖరరావుగారికి వినపడేలా.

శాస్త్రిగారు గ్రహించి పకపకా నవ్వాడు. "చాలించరా లక్ష్మీ. కొన్నాళ్ళు పోనీ" అన్నాడు.

లోపల్నుంచి తల వంచుకున్న శ్రీదేవి మెల్లగా వచ్చి తండ్రి పక్కన కూర్చుంది. మాటలు మానేసి కాఫీ తాగుతూ ఆమెను చూడసాగాడు లక్ష్మీనారాయణగారు.

"మా అమ్మాయికి.... బి. యే. వరకు చదువు చెప్పించాను. అంతగా సంగీతం రాకపోయినా పాడగలదు" అన్నాడు రాజశేఖరరావుగారు. సారథి తండ్రి వంకా చెల్లెలి వంకా ఆశ్చర్యంగా చూశాడు. శ్రీదు అప్పుడే బి. యే. పాసయిందా ?

కొంతసేపయినాక శ్రీదేవిని తీసుకువెళ్లి లోపలకు, తిరిగి వచ్చాడు రాజశేఖరరావుగారు కూర్చున్నాక.

"లాంఛనాలు మీరు కోరిన రీతిగానే జరిపిస్తాను. మీ అభిప్రాయం తొందర్లో తెలియజెయ్యండి" అన్నాడు.

"ఇంకా తెలియజేసేదే ముందిరా !... వాళ్ల కిష్టమే. ముహూర్తం పెట్టించటమే తరువాయి" అన్నాడు శాస్త్రిగారు.

లక్ష్మీనారాయణగారు కల్పించుకుని "మరి నీ కూతురు పెళ్లి సంగతేమిటి బావా ? ఏదో సంబంధం చూశా నన్నావు ?" అన్నాడు.

"అదీ దాదాపు నిర్ణయ మైపోయినట్లే" అన్నాడు శాస్త్రిగారు మిత్రుడి వంక చూస్తూ.

"ఏం మావగారూ ? అంతేనా ?" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

"వాడికి అభ్యంతరం లేకపోతే నాకూ ఇష్టమే" అన్నాడు రాజశేఖరరావుగారు గంభీరంగా.

"ఏవయ్యా పెళ్లికొడకా ?" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

చిత్రకారుడు : జి. సుబ్బాచార్యులు (జగన్నాథపురం)

"పెద్దల మాటలు వినాలిసిందే గదా ?" అన్నాడు సారథి చిరునవ్వుతో.

"మీ రడగండి మామగారూ. మా కయితే, ఇలాంటి సమాధానాలే చెబుతుంటాడు" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

"కాదనడం వాడి తరమా ? ....ఏరా సారథీ! అంతే నా ?" అన్నాడు రాజశేఖరరావుగారు.

అదే కావలసింది. ఆ ఒక్కమాట గత సంవత్సరాల అపార్థాలను, అగాధాలను మాపివేసింది. వారి మనసులు కల్మషపూరితాలు కావు. నిర్మల మయినవి. నిర్భీకమూ, విశాలమూ అయినవి.

అయితే కొన్నాళ్ళు వారి మనసులపై మలినపు తెర పడింది. మంచికీ, చెడుకూ గల సరిహద్దు రేఖ జరిగి, చెరిగిపోయింది. ఒకరిలో స్వైర ప్రవృత్తి మరొకరిలా అందుకు వ్యతిరిక్తత ప్రభవించాయి. అయితే అది ఎన్నాళ్లో ఉండగల పరిస్థితి కాదు. పై మెరుగుల ఆకర్షణలోని పైశాచికత్వం కనపడగానే, స్వైరత్వం నశించి స్వధర్మం ప్రకాశిస్తుంది.

వ్యసనం అంతరించి వ్యాసంగం 'సత్' అవుతుంది.

"అంతే నాన్నా" అన్నాడు సారథి చెమరుస్తున్న కళ్ళు వత్తుకుంటూ. రాజశేఖరరావు మిత్రుడితో "అయితే ఒక్క షరతు శాస్త్రీ ! అమ్మాయి డిగ్రీ కోర్సు పూర్తి చేయించు. ఈలోగా వాడి ఎమ్. కాం కూడా అవుతుంది" అన్నాడు తేలికయిన హృదయంతో.

"అలాగే" అన్నాడు శాస్త్రిగారు.

లక్ష్మీనారాయణగారు సమస్య తీరినందుకు సంతోషించాడు.

ఆ మరునాటి రోజున క్రితం సాయంకాలం జరిగిన దంతా విన్న రాఘవరావు గుండెకాయ గాలిలో ఎనిమిది పల్టీలు కొట్టి సడెన్‌గా నిలిచిపో...

అంతే. ★